# ట్రూ న్యూస్
## తెలుగు దిన పత్రిక

Telangana Hyderabad | Volume:01 | Issue: 49 | Sunday APR - 26 2026 | page's: 6 | Rs:4/-
తెలంగాణ హైదరాబాద్ | సంపుటి:01 | సంచిక: 49 | ఆదివారం 26-04-2026 | పేజీలు : 6 | వెల.రూ. 4.00

# మమత బెంగాల్‌ను..
## మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారు: రాహుల్ గాంధీ



ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.
దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటున్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింపజేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం

## భాజపాలోకి రాఘవ్ చడ్డా..
### 10లక్షలు తగ్గిన ఫాలోవర్లు



2లో..

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

**రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు**
**ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా**



ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పేజి 2లో ▶

# అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం
## ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**
**27 న రెవెన్యూ,హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు**




ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు

బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

2లో..

## జస్టిస్ లీసా గిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లీసా గిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసా గిల్‌కు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ సాయంత్రం లోక్ భవన్‌లో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఆమె ప్రమాణం చేయనున్నారు.



## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు 14 రోజుల రిమాండ్

కాకినాడ: వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు కాకినాడలోని మొబైల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి ఆయనను పోలీసులు తరలించారు.



2లో..

## వైకాపా నేతల చేతిలోనే పెద్దదస్తగిరి హత్య

అమరావతి: కడప జిల్లాలో వైకాపా నేత, స్థిరాస్తి వ్యాపారి పెద్ద దస్తగిరిని హత్య చేసింది ఆ పార్టీ నేతలేనని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. హత్య జరిగినప్పుడు జగన్ కడప జిల్లాలోనే ఉన్నారని చెప్పారు. కడప మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి పేరు బయటకి రావడంతోనే ఆయనపై కేసు పెట్టారని అన్నారు. పెద్ద దస్తగిరి.. జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి బినామీ కాదా? అని ప్రశ్నించారు.



## హైదరాబాద్ మెట్రో నిర్వహణకు కమిటీ ఏర్పాటు



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మే 1 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రభుత్వ నిర్వహణలోకి రానుంది. ఈక్రమంలో మెట్రో రైలు నిర్వహణకు సీఎస్ రామకృష్ణారావు ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేసింది. హెచ్ఎంఆర్ఎల్ నిర్వహణకు అధికారులతో డైరెక్టర్స్ బోర్డు ఏర్పాటు చేసింది. దీనికి ఎండీగా ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌కు, జాయింట్ ఎండీగా శివేంద్ర ప్రతాప్‌కు బాధ్యతలు

# శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి
## బిసి స్టడీ సర్కిల్ థీమ్ సాంగ్ విడుదల చేసిన పొన్నం

తెలంగాణ నుంచి శిక్షణ పొంది అత్యధిక ర్యాంకులు సాధించాలని సివిల్స్ ఆశావాహులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలోచనతో సివిల్స్ పరీక్షలు రాస్తున్న వారికి 'రాజీవ్ అభయ హస్తం' పేరుతో ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో బీసీ స్టడీ సర్కిల్ థీమ్ సాంగ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ విడుదల చేశారు. పేజి 2లో ▶



## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

**లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి**
**టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్**
**మంత్రి సీతక్క వెల్లడి**



2లో..

# సంపాదకీయం

## 'జమిలి' ఎన్నికల బిల్లునూ ఓడించాలి

నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారతదేశంలోని మరే ఇతర పార్టీ వంటిది కాదు. గతంలోనూ, వర్తమానంలోనూ బీజేపీ వంటి పార్టీ మరొకటి లేదు. బీజేపీ లక్ష్యం సాధ్యమైనంత తరచుగా ఎన్నికలలో విజయం సాధించడం కాదు; ఎన్నికలలో గెలిచి అధికారంలో శాశ్వతంగా ఉండడమే సుమా! ఈ దృష్ట్యా బీజేపీ, చైనా కమ్యూనిస్టు పార్టీ వంటిది. చైనా కమ్యూనిస్టు పార్టీ తన సుదీర్ఘ ప్రస్థానంలో




జపనీస్ దురాక్రమణదారులతో హోరాహోరీగా పోరాడింది. 1945లో జపాన్ చిత్తుగా ఓడిపోయిన తరువాత దేశీయ కొమింగ్ టాంగ్‌తో తలపడింది. అంతర్యుద్ధం ప్రజ్వరిల్లింది. చైనా కమ్యూనిస్టు పార్టీ 1949లో అంతిమంగా జయపతాక నెగురవేసింది. తదాది చైనాలో కమ్యూనిస్టు పార్టీయే అధికారంలో కొనసాగుతోంది.

మావో 1949లో ఏక పార్టీ పాలనా రాజ్య వ్యవస్థను ప్రకటించాడు. భారత్ 1947లో వలసపాలన నుంచి విముక్తి పొందింది. లౌకికవాద, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ఉపక్రమించింది. భారత రాజ్యాంగం 1950లో అమలులోకి వచ్చింది. ఈ రాజ్యాంగం బహుళ పార్టీ వ్యవస్థను అనుమతించింది. ప్రతి ఐదేళ్ల కొకసారి విధిగా ఎన్నికలు నిర్వహించాలని నిర్దేశించింది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికార బదిలీ శాంతియుతంగా జరిగేలా చేసింది. ప్రజాస్వామ్యమే భారత్, చైనాల మధ్య ఉన్న కీలక వ్యత్యాసం. తొలుత జనసంఘ్, పిదప భారతీయ జనసంఘ్, ప్రస్తుత భారతీయ జనతా పార్టీ.. భారత రాజ్యాంగాన్ని విశ్వసించినవే. జనసంఘ్ గానీ, భారతీయ జనతా పార్టీ గానీ ప్రజాస్వామ్య పాదులో మితవాద పార్టీలుగా ఎదిగాయి. మధ్యేవాద వామపక్ష పార్టీగా సుప్రసిద్ధమైన భారత జాతీయ కాంగ్రెస్ నుంచి భిన్నంగా ఉండేందుకు భారతీయ జనతా పార్టీ శతథా ప్రయత్నించింది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి, లాల్‌కృష్ణ ఆడ్వాణీ నాయకత్వంలో ఆ పార్టీ దశాబ్దాల పాటు ఒక ప్రజాస్వామిక పార్టీగా ఉన్నది. అయితే బీజేపీ రాజకీయ గురువు అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్)కు భారతదేశ రాజకీయ వ్యవస్థ, రాజ్యపాలనా పద్ధతి గురించి భిన్న దృక్పథముండేది. భారతదేశానికి ఒకే భాష, ఒకే సంస్కృతి ఒకే రాజకీయ పార్టీ ఉండాలని, సాధ్యమైనంతవరకు ఒకే మతం ఉండాలని ఆరెస్సెస్ ప్రగాఢంగా విశ్వసిస్తుంది.

ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ సర్వోన్నత నాయకుడు అయిన నరేంద్రమోదీ, భారత్‌పై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దక్పథాన్ని పూర్తిగా సమర్థించే సైద్ధాంతికవాది. అయితే ఆరెస్సెస్ లక్ష్యాన్ని ఎన్నికల విజయాల ద్వారా మాత్రమే సాధించడం అసాధ్యమని గుర్తించిన వాస్తవికవాద రాజకీయవేత్త ఆయన. ఆరెస్సెస్ ఆకాంక్షిస్తున్న భారతదేశ నిర్మాణం చాలా జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా చేపట్టే చర్యల ద్వారా మాత్రమే జరగగలదని మోదీ గుర్తించారు. ఈ దృక్కోణం నుంచే (2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ) మోదీ ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగ సంబంధిత, శాసన నిర్మాణ, పరిపాలనాపరమైన చర్యలు అన్నిటినీ చూడాలి. పౌరసత్వ (సవరణ) చట్టం, ఉమ్మడి పౌర స్మృతిని అమలులోకి తీసుకువచ్చేందుకు మోదీ సర్కార్ గట్టిగా ప్రయత్నిస్తోంది. జమ్మూ--కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని తీసుకువచ్చి అమలుపరిచింది. అధికరణ 7, అధికరణ 162, రాజ్యాంగంలోని పదకొండు, పన్నెండు, పద్నాల్గవ విభాగాలలోని నిబంధనలకు సృజనాత్మక భాష్యాలు చెప్పారు. ఒకే దేశం ఒకే ఎన్నిక (వన్ నేషన్--వన్ ఎలెక్షన్) బిల్లుకు పార్లమెంటు ఆమోదం సాధించేందుకు మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. ఇవన్నీ బీజేపీ ఘోషిస్తున్న వికసిత్ భారత్‌ను సాధించేందుకు ఉద్దేశించినవే. 2014--24 సంవత్సరాల మధ్య నరేంద్ర మోదీ ప్రాబల్య ప్రాభవాలు బాగా పెరిగాయి. అజేయుడు అనే కీర్తి హారతులూ అందుకున్నారు. ఈ కారణంగానే 2024 లోక్‌సభ ఎన్నికలలో దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీకి 400కు పైగా సీట్లు ఇస్తారని నరేంద్ర మోదీ గట్టిగా విశ్వసించారు. అయితే భారత ప్రజలు మరోలా ఆలోచించారు. 400కు పైగా సీట్లు కాదు కదా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధారణ మెజారిటీ కూడా ఆయనకు దక్కకుండా చేశారు. కేవలం 240 సీట్లు మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలపై విధిగా ఆధారపడక తప్పలేదు. 2024 నుంచి ఆయన చేస్తున్న ప్రయత్నాలన్నీ 2029 లోగా.. పోయిన బలాన్ని పునరుద్ధరించుకోవడానికి ఉద్దేశించినవే. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు--2026 పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ ప్రభుత్వం విజయం సాధించి ఉంటే ఏమయ్యేదో ఊహించడం కష్టమేమీ కాదు. చట్ట సభలలో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించే పేరిట డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన)ను అనుమతించి ఉండేవారు. ఎన్నికలలో బీజేపీ విజయావకాశాలకు తోడ్పడే విధంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చివేసి ఉండేవారు. ఈ చర్యలు దేశ పాలనలో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యాన్ని గణనీయంగా తగ్గించివేసి ఉండేవి. మరీ ముఖ్యంగా, 2029లో 'ఒకే దేశం--ఒకే ఎన్నిక' భావనను అమలుపరిచేందుకు ఉద్దేశించిన బిల్లుతో సహా ఇతర రాజ్యాంగ సవరణ బిల్లులు అన్నిటికీ పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ సర్కార్ సఫలమయి ఉండేది. 2024 సార్వత్రిక ఎన్నికల వరకు ఎన్నికలలో విజయం సాధించేందుకు అవసరమైన శక్తియుక్తులు అన్నీ తనకు ఉన్నాయని బీజేపీ భావించేది. తొమ్మిది హిందీ భాషా రాష్ట్రాలలోను, గుజరాత్‌లోను మహా పటిష్ఠమైన పార్టీ సంస్థాగత యంత్రాంగం; హిందీ భాషకు మంచి ప్రాచుర్యమున్న మహారాష్ట్ర, పంజాబ్, జమ్మూ ప్రాంతంలోని పలు జిల్లాల్లో చెప్పుకోదగిన ప్రజాబలం; కొదవ లేని ఆర్థిక వనరులు; విధేయ గవర్నర్లు; ఆదేశాలను భయభక్తులతో పాటించే ప్రభుత్వ అధికారులు, దర్యాప్తు సంస్థల అనుకూలత; ఎటువంటి మినహాయింపులు లేని మీడియా మద్దతు; భారత ఎన్నికల సంఘం వ్యూహాత్మక మద్దతు, ప్రభుత్వానికి అనుకూలంగా సంయమనంతో వ్యవహరిస్తున్న న్యాయవ్యవస్థ... ఇంతకంటే ఒక అధికార పార్టీకి కావల్సినదేముంటుంది? బీజేపీకి సమకూరిన ఈ సంపూర్ణ శక్తిసామర్థ్యాలకు అవరోధాలుగా ఉన్నవి దక్షిణాది రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభిస్తే ప్రతిపక్ష కూటమిలో చీలికలు వచ్చే అవకాశమున్నదని నేను భావిస్తున్నాను. కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీలు, ఒకే ఒక్క రాష్ట్రానికి పరిమితమైన పార్టీలు ప్రతిపక్ష కూటమిలో ఉన్నాయి. ఈ పార్టీలలో చాలా వాటికి పరస్పర విభేదాలు ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలోను, స్థానిక స్వపరిపాలనా సంస్థల ఎన్నికలలోను అవి ఒక దానిపై ఒకటి పోటీ చేస్తుంటాయి. అదే సమయంలో, 2024లో మాదిరిగానే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో కూడా అవి ఒక కూటమిగా సంఘటితమయ్యే అవకాశమున్నది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు (అంతిమంగా స్థానిక స్వపరిపాలనా సంస్థలకు) ఏకకాలంలో ఎన్నికలు జరిగిన పక్షంలో ప్రాంతీయ పార్టీలు ఏకమై ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేయడం సాధ్యం కాకపోవచ్చు.

## పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయం

**విద్యార్థిని ఆత్మహత్య**



పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమో అన్న భయంతో విద్యార్థిని హత్య చేసుకుంది. మెదక్ జిల్లా కొత్తపల్లి తండాలో ఈ విషాద ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కొత్తపల్లి తండాకు చెందిన బానోత్ సాయిప్రియ (16) స్థానిక జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ఈ ఏడాది జరిగిన పరీక్షలకు హాజరైంది. అయితే పరీక్షలు అయిపోయినప్పటి నుంచి ఫెయిల్ అవుతానేమో అని సాయిప్రియకు భయం పట్టుకుంది. దీంతో పరీక్షల అనంతరం దిగులుగా ఉండేది. ఇది గమనించి తల్లి ఆమెకు ధైర్యం చెప్పింది. ఫెయిల్ అయిన ఫర్వాలేదని చెప్పింది. అయినప్పటికీ సాయిప్రియ టెన్షన్ పడుతూనే ఉంది. ఈ క్రమంలోనే శుక్రవారం కుటుంబసభ్యులు ఎవరూ ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఇది గమనించిన సాయిప్రియ సోదరుడు తల్లికి చెప్పాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## ఎపిఎస్ ఆర్టీసికి జాతీయ అవార్డు

**సాంకేతిక వినియోగంలో విశిష్ట గుర్తింపు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మరో జాతీయ అవార్డ్ లభించింది. సాంకేతిక వినియోగంలో విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా పీఎస్ఈ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్-2026 పురస్కారం దక్కింది. మెరుగైన ప్రజా రవాణా సహా డిజిటల్ సేవల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నందుకు గానూ ఈ అరుదైన గౌరవం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. హైదరాబాద్‌లో జరిగిన ఇండియా పీఎస్ఈ సమ్మిట్‌లో ఈ అవార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు సహా ఇతర అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఏపీఎస్ఆర్టీసీ ఇప్పటికే డిజిటల్ టికెటింగ్, కార్గో సేవల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ఇది ఆర్టీసీ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ÷ూగా.. ఈ ఏడాది జనవరి 16న గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలోనూ జాతీయ పురస్కారం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రయాణికులకు డిజిటల్ సేవలను అందించినందుకు గానూ అవార్డ్ దక్కింది. ఢిల్లీలో నాడు జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చీఫ్ ఇంజినీర్(ఐటీ) వై.శ్రీనివాసరావు పురస్కారాన్ని అందుకున్నారు.

## అబద్దాల ప్రచారంలో సజ్జల దిట్ట

**జగన్ హయాంలో రైతులు ఆత్మహత్యలు**

**నేడు వ్యవసాయానని పండగచేసి చూపుతున్నాం**

**సజ్జల వ్యాఖ్యలపై మండిపడ్డ అచ్చన్నాయుడు**

అబద్దాలు ప్రచారం చేయడంలో వైసిఇ నేత సజ్జలకు ఉన్న ప్రావీణ్యం దేశంలో ఎవరికీ లేదని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అచ్చెన్నాయుడు ట్వీట్ పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో అప్పుల భారంతో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా మారుస్తోందని వ్యాఖ్యానించారు. తమ గణాంకాలు ప్రస్తావించామని.. దమ్ముంటే సమాధానం చెప్పాలని సజ్జలకు సవాల్ చేశారు. వైసీపీ వైఫల్యం వల్ల 2023-24లో 143 లక్షల మెట్రిక్ టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయిందని అచ్చెన్నాయుడు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 237 లక్షల టన్నులకు పెంచి 51శాతం వృద్ధిని నమోదు చేసిందని ప్రస్తావించారు. ధరల స్థిరీకరణ నిధి కింద కేటాయింపులు పెంచి, సుమారు రూ.588 కోట్లతో పొగాకు, మామిడి, ఉల్లి, కోకో రైతులకు నేరుగా లబ్ది చేకూర్చామని వివరించారు. ఉల్లి రైతులకు గతంలో ఉన్న రూ.25 వేల నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.50 వేలకు పెంచి ఆదుకున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మొక్కజొన్న సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో నిరంతరం చర్చిస్తూ రైతులకు అనుకూల నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. మైక్రో ఇరిగేషన్‌లో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టామని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యంగా వదిలేసిన రూ.881 కోట్ల డ్రిప్, స్ప్రింక్లర్ బకాయిలను కూడా తామే చెల్లించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. ఆయిల్ పామ్ సాగులో ఏపీని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి, ఉ÷ఎంను రూ.1.52 లక్షల కోట్లకు చేర్చామని వెల్లడించారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఇంకా అబద్దాలతో రైతులను మోసం చేయాలని చూస్తే ప్రజలే వైసీపీ నేతలకు తగిన బుద్ధి చెబుతారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి



అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## భాజపాలోకి రాఘవ్ చడాఢ..

మొదటి పేజీ తరువాయి

ఎంపీ రాఘవ్ చడాఢ కు యువతలో మంచి క్రేజ్ ఉంది. రాజ్యసభలో ఆయన వేసే ప్రశ్నలు, మాట్లాడే పద్ధతిని నెటిజన్లు తరచూ అభినందిస్తుంటారు. అయితే శుక్రవారం ఆయన ఆమ్‌ఆద్మీ పార్టీని వీడి భాజపాలోకి చేరడంపై అభిమానుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. పార్టీ మారుతున్నట్లు చడాఢ ప్రకటించిన 24 గంటల్లోనే సోషల్ మీడియాలో ఆయన ఫాలోయింగ్ తగ్గిపోయింది. ఈ ఎంపీకి ఇన్‌స్టా లో 14.6 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా.. నిన్నటినుంచి నేటి మధ్యాహ్నానికి ఆ సంఖ్య 13.5 మిలియన్లకు తగ్గింది. ఆయన నిర్ణయాన్ని జెన్‌జీ వ్యతిరేకించడమే దీనికి కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయం వ్యక్తంచేశారు. చడాఢకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోయింగ్ తగ్గిపోవడంపై ఎన్సీపీ(ఎస్పీ) అధికార ప్రతినిధి అనీష్ గవాండే మాట్లాడుతూ.. ఇంటర్నెట్ మిమ్మల్ని రాత్రికి రాత్రే హీరోగా చేయగలదు.. అలాగే రాత్రికి రాత్రే జీరోకి కూడా పడేయగలదని అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయం నచ్చని కారణంగానే 10 లక్షల మంది యువత రాఘవ్ చడాఢను అన్‌ఫాలో చేశారన్నారు.

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు 14 రోజుల రిమాండ్

మొదటి పేజీ తరువాయి

డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను డబ్బులిచ్చి లొంగదీసుకునేందుకు ప్రయత్నించడం, చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడిన కేసులో.. అనంతబాబును శుక్రవారం పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

బీసీ స్టడీ సర్కిల్‌లో 100 మందికిపైగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు రాసే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు మోటివేషనల్ థీమ్ సాంగ్‌ను విడుదల చేశామని చెప్పారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ థీమ్ సాంగ్ రూపొందించారని ఆయన వివరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత ఆత్మస్థైర్యంతోపాటు లక్ష్యంతో ముందుకు సాగాలని కోరారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి భవిష్యత్తులో ఉన్నతాధికారులుగా ఎదిగే అవకాశాన్ని జారవిడవకుండా కృషి చేయాలని సివిల్స్ ఆశావాహులకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

మొదటి పేజీ తరువాయి

మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ప్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ప్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్షమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

## అమిత్ షాపై లీగల్ కేసు వేస్తాం

**బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రకటన**

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారంలో రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై లీగల్ కేసు వేయనున్నట్టు పశ్చిమబెంగాల్ మమతా బెనర్జీ తెలిపారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికలు ముగిసిన తర్వాత టీఎంసీ కార్యకర్తలను 'తలకిందులుగా వేలాడదీస్తాం' అంటూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఒక హోం మంత్రి స్థాయికి తగవని, ఇలాంటి దురుసు పోగడలతో బెంగాల్ ఓటర్ల మనసులు గెలుచుకోలేరని అన్నారు. ఎన్నికల తర్వాత జనాలను తలకిందులుగా వేలాడదీస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళ్లు బెంగాల్‌లో ఎప్పటికీ గెలవలేరు' అని మమత అన్నారు. ఆరంబాగ్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, 29న ఆరాంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే మే 5వ తర్వాత వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. 'దీదీ గూండాలను నేను హెచ్చరిస్తున్నాను. 29న ఇళ్ల నుంచి బయటకు రాకండి. 29న ఆరంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే తలకిందులుగా వేలాడదీసి దారిలో పెడతాం' అని అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సబ్-కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- సమర్థవంతంగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి: సబ్-కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ**
**- రైతులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి: అధికారులకు ఆదేశం**
**- 600కు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన తహశీల్దార్ సూర్య ప్రకాష్**





రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని భద్రాచలం సబ్-కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అధికారులను ఆదేశించారు. శనివారం అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లె మరియు గొందిగూడెం ప్యాక్స్() పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి?ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను క్షుణ్ణంగా సమీక్షించిన సబ్-కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించేలా వ్యవసాయ అధికారులు సిబ్బందికి మార్గదర్శకత్వం చేయాలి. ఎఫ్.ఎ.క్యూ ప్రమాణాలను కచ్చితంగా పాటించి, రైతుల నుండి ధాన్యం సేకరించాలి. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల కోసం కనీస సౌకర్యాలైన తాగునీరు వంటివి కల్పించాలి. ఎండ తీవ్రత దృష్ట్యా, ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. రైతులకు కొనుగోలుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. 600కు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన తహశీల్దార్ సబ్-కలెక్టర్ ఆదేశాల మేరకు అశ్వాపురం తహశీల్దార్ సూర్య ప్రకాష్ వెంటనే స్పందించారు. అశ్వాపురం పీహెచ్‌సీ నుండి సుమారు 600కు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించి, వ్యవసాయ శాఖ అధికారులకు అందజేశారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులందరికీ ఇబ్బంది లేకుండా, ప్రతిరోజూ ఆశా కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని వ్యవసాయ విస్తరణాధికారులను తహశీల్దార్ ఆదేశించారు.ఈ తనిఖీలో సివిల్ సప్లై డీటీ శివకుమార్, మండల వ్యవసాయ అధికారి చటర్జీ, ఆర్ఐ లీలావతి, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, ప్యాక్స్() సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.
3

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**- ఈ కార్యక్రమంలో పిసిసి వైస్ చైర్మన్ మున్నూరు కిషన్ పాల్గొన్నారు**



ఆందోల్ నియోజకవర్గం లోని రేగోడు మండలంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం - రేగోడు మండల కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేవాలయంలో ఆలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నాను. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ాజజ వైస్ ప్రెసిడెంట్ మున్నూరు కిషన్, డాక్టర్స్ సెల్ చైర్మన్ డా రాజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దిగంబర్ రావు, భాస్కర్ రెడ్డి, మారెల్లి సంగమేశ్వర్, గ్రామ సర్పంచ్ పర్వీన్ చోటుమియా, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా పై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి..

**- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో నిరంతర నీటి సరఫరా నిర్ధారించాలి..**
**- నాలుగు రోజుల్లో పెండింగ్ త్రాగునీటి సమస్యల పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ అంకిత్**






వేసవికాలంలో త్రాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పి.ఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో బోర్‌వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు.మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు.మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం మండలాల వారీగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికొయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి, వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పాల్వంచలో 55, చర్లలో 54, దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా ఇంకా పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు.నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ, నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని , ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
8

# 25 ఏళ్ల వేడుకలో రోహన్ ఆసుపత్రి వినూత్న సేవ

**- సంవత్సరం పాటు ఉచిత ప్రసవాలు"దేవి పుత్రిక" ప్రారంభం**




మహిళా ఆరోగ్యం, సంతాన సాఫల్య సేవల్లో ముందంజలో ఉన్న రోహన్ ఆసుపత్రి 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని "దేవి పుత్రిక" పేరిట ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద ఆసుపత్రిలో జరిగే నార్మల్, సిజేరియన్ ప్రసవాలను పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. ఈ సేవలు సంవత్సరం పాటు కొనసాగుతాయని తెలిపింది.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ కార్యక్రమం ఉపశమనం కలిగించనుందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. మహిళలు సురక్షిత ప్రసవ సేవలను ఎటువంటి ఖర్చు లేకుండా పొందేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించాయి.కార్యక్రమాన్ని అదనపు జిల్లా స్పెషల్ జడ్జ్ నీరజ, బియన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ, "మహిళా ఆరోగ్యం సమాజ అభివృద్ధికి కీలకం. ఉచిత ప్రసవ సేవలు అందించడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఊరట లభిస్తుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలి" అని పేర్కొన్నారు.గత 25 ఏళ్లుగా మహిళా ఆరోగ్యం, గర్భిణీ సంరక్షణ, శిశు వైద్య సేవల్లో విశ్వాసాన్ని సంపాదించిన రోహన్ ఆసుపత్రి, భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని యాజమాన్యం స్పష్టం చేసింది.

# మే 11, 12,13, తేదీలలో ఇల్లందులో ఏఐయుకేఎస్ జాతీయమహాసభలు పోస్టర్ ఆవిష్కరణ

**అశ్వారావుపేట మండలంలోరైతు సంఘం జనరల్ బాడీ సమావేశం**



అశ్వారావుపేట : :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం దురదపాడు గ్రామంలో శనివారం అఖిల భారత ఐక్య రైతు సంఘం () జాతీయ మహాసభల గోడ పత్రికలను (పోస్టర్లను) ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుంజా అర్జున్ అధ్యక్షతన రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు హాజరై మాట్లాడారు. వచ్చే మే నెల 11, 12, 13 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు పట్టణంలో ఏఐయుకేఎస్ జాతీయ మహాసభలు వైభవంగా జరగనున్నాయి. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు జరుగుతున్న ఈ మహాసభలను రైతులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందని, ఈ మహాసభలు రైతు ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. "రైతు లోకం ఎదురుచూస్తున్న ఈ జాతీయ మహాసభలు ఇల్లందు గడ్డపై జరగడం గర్వకారణం. ప్రతి కార్యకర్త, రైతు సోదరులు ఈ సభల విజయానికి కృషి చేయాలనీ వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ధర్మ శ్రీరాములు పార్టీ గ్రామ నాయకులు మెచ్చు సోమరాజు, కారం రాజులు,పాయం పోతురాజు, సున్నం రామారావు, పూనెం దుర్గ, మాజీ సర్పంచ్ కుంజా లక్ష్మి, బందం నాగమణి, పుల్లామదిరి లక్ష్మి, గొఃది మున్నమ్మ, కుర్సం నాగమణి, గొంది జమున మరియు రైతు సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మె విరమణ ప్రకటించిన కార్మిక సంఘాల జేఏసీ

**- తెల్లవారుజామున రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో మూడు రోజులుగా కొనసాగిన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు శనివారం తెరపడిపోయింది. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీతో జరిపిన చర్యలు ఫలించడంతో కార్మిక సంఘాల జేఏసీ సమ్మె విరమణ ప్రకటించింది. ఈ తరుణంలో శనివారం తెల్లవారుజామున కార్మికులు విధుల్లో చేరడంతో డిపోల నుంచి బస్సులు బయటకు వచ్చి రోడ్డు ఎక్కాయి. కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్లు అయినటువంటి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు, కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాలపై చర్చలు జరిపి ఒప్పందానికి వచ్చారు. బస్సులు నడుస్తుండడంతో ప్రయాణికుల రాకపోకలు మళ్లీ ప్రారంభమయ్యాయి. కార్మికుల డిమాండ్లను పరిష్కరించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు కార్యక్రమాల లో పాల్గొన్నా జిల్లా భారస నాయకులు సోయం వీరభద్రం



తుర్రం వారి వివాహ వేడుక కార్యక్రమంకి హాజరు అయి నుతన ఆశీర్వధిశీచిన సోయం వీరభద్రం శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ద్వజస్తంభం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రికను సోయం కి అంధజేసిన పాత నారంవారిగూడెం గ్రామస్థులు అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం జెమెధారు బంజర్ తుర్రం బోజ్జి (లేటు)-లక్ష్మి దంపతుల కుమారుడు తుర్రం నాగరాజు-వాణి వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వధించి ,వివాహ శుభాకాంక్షలు తెలియజెసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారస నాయకులు సోయం వీరభద్రం .అనంతరం కొమ్ముగుడెం సోయం వీరభద్రం గారి స్వగృహం నందు అశ్వరావుపేట మండలం పాత నారంవారిగూడెం గ్రామం లో 26/04/2026 నాడు శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ద్వజస్తంభం మరియు శిఖర గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం కి గ్రామస్థులు,కమిటీ సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమం లో సోయం బాలరాజు,తెల్లమేకల కృష్ణారావు,వెంకటరావు,మంగరావు,చిమటబోయిన సురేష్,లగడపాటి మల్లికార్జునరావు రావు,వేముల నాగు,కీసరి మల్లికార్జునరావు,సోయం వెంకన్నబాబు,సోయం బాలరాజు తధితరులు పాల్గొన్నారు

## ఆర్మూర్ కోర్ట్ లో చలివేంద్రం ఏర్పాటు







ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జి,మండల్ లీగల్ సర్వీస్ ఛైర్పర్సన్ పి.శ్రీదేవి కోర్ట్ ప్రాంగణంలో శనివారం చలి వెంద్రాన్ని జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కుదురుపాక ప్రవీణ్ చందర్, ఉపాధ్యక్షులు గుంజల సుదర్శన్,సెక్రటరీ పోడేటి శంకర్,జాయింట్ సెక్రటరీ ఎంకే నాగరాజు న్యాయవాదులు గటడి ఆనంద్, జె.శ్రీధర్,తులసి దాస్ క్రాంతి,జె.మురళి,సంగీత ఖాందేశ్,శ్రవణ్,కిరణ్,శ్రీకర్, రాకేష్,నందిన్ కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్ సమీక్ష

**పెండింగ్ వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి ప్రజలకు వేగవంతమైన సేవలందించాలంటూ ఆదేశాలు**



తహసిల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ స్లాట్లు భూభారతి, కార్యక్రమం రెవెన్యూ సదస్సులు ప్రజల నుంచి అందిన ఫిర్యాదు వినతి పత్రాలు మీసేవ సర్టిఫికెట్లు ఎన్నికలకు సంబంధించిన క్లెయిమ్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో సమర్థవంతంగా అందేలా అధికారులకు కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పారదర్శకంగా పరిష్కరించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ సూచించారు

## సోలార్ అవేర్నెస్ 1కె ర్యాలీ రన్ సన్ శక్తి సంరక్షణకు యువత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు

నందిగామ (కాకాని నగర్) సుస్థిర అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్లో క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు స్పఫినరెడకాప్ మరియు పీజీల్ రెన్యువబుల్స్ సంయుక్తంగా నిర్వహించిన రన్ సన్ రన్ టుడే పవర్ టుమారో' సోలార్ అవేర్నెస్ 1కె ర్యాలీ కార్యక్రమం సక్సెస్గా ముగిసింది

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు యువత మరియు సామాన్యులలో సౌర శక్తి ప్రాముఖ్యతను పర్యావరణ సంరక్షణను శక్తి సంరక్షణను అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు క్లీన్ ఎనర్జీ ఫర్ సస్టైనబిలిటీ అనే థీమ్తో ఈ మారథాన్ రాష్ట్రంలో సుస్థిర భవిష్యత్తుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు ప్రశంసా పత్రాలు అందజేత కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మరియు అధికారులను గౌరవించడం కోసం నందిగామ పట్టణం కాకాని నగర్లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయ ఆవరణలో ప్రత్యేక స్టేజ్ ఏర్పాటు చేశారు ఈ స్టేజ్పై కూటమి నేతలు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి తంగిరాల సౌమ్య విద్యార్థులు మరియు పాల్గొన్నవారికి ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్య సోలార్ ఎనర్జీ వినియోగం పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు శక్తి సురక్షితం చేయాలని పిలుపునిచ్చారు ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యువతలో పర్యావరణ ప్రేమ సౌర శక్తి వైపు మొగ్గు



పెంచడం జరిగిందని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని స్థానికులు విద్యార్థులు అభిప్రాయపడ్డారు పీజీల్ రెన్యువబుల్స్ మరియు స్పఫినరెడకాప్ సంస్థలు ఈ కార్యక్రమం ద్వారా పవరింగ్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్ లక్ష్యాన్ని మరో మెట్టు ఎక్కించాయని ప్రతిపాదకులు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్లో సుస్థిర శక్తి వనరుల వైపు మరో ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు

## సంగారెడ్డిలో పీటీఎం పేరెంట్ టీచర్స్ మీటింగ్ ) అడ్మిషన్ డ్రైవ్ విజయవంతం

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా తెలంగాణ మైనారిటీస్ పాఠశాల ఢ జూనియర్ కళాశాల, సంగారెడ్డి (బాలికల)లో గురువారం పేరెంట్-టీచర్ సమావేశం, మరియు అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమం కాశిపూర్లోని కొత్త క్యాంపస్లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ణఆర్తీఅష్ ఎఆఅశీతీఉఎ ష్వశ్రీఖుతీవ శీటటఱఎవతీ (ణవీఔ)జి. అంబదాస్ రాజేశ్వర్, ఆర్ఎల్సీ డి.బహుమతి, అడ్మిషన్ కమిటీ సభ్యులు, విజిలెన్స్ అధికారులు ఎం.డి. గౌస్ పాషా,




జగదీశ్వర్ రెడ్డి, జిల్లా ఏశీశీతీఎఱఅఫ్శీతీ వసీముద్దీన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్య, క్రమశిక్షణ, సంక్షేమ పథకాలు, బాలికల విద్య ప్రాముఖ్యతపై మాట్లాడారు. తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రిన్సిపాల్ విద్యా ఫలితాలు, మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమ చర్యలను వివరించారు. అనంతరం అకాడమిక్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఇంటర్మీడియట్ 1వ, 2వ సంవత్సరం టాపర్లు (జజుజ, వీజుజ)తో పాటు ూూ-2 పరీక్షల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హేమలత, కళాశాల ఢ పాఠశాల ఉపాధ్యాయుల బృందం , విద్యార్థులు , తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ముప్కాల్ గ్రామంలో పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ఘనంగా నిర్వహించారు

ఈరోజు బాల్కొండ నియోజకవర్గ ముప్కాలు మండల కేంద్రంలో.విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సీనియర్ పిరమిడ్ మాస్టర్ జనాభాయి ఆధ్వర్యంలో అహింసాయుత మహాకరుణ శాకాహార ర్యాలీ, ధ్యాన జ్ఞాన కార్యక్రమాన్ని, బ్రహ్మర్షి పత్రీజీ పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.అహింసాయుత మహాకరుణ శాఖాహార ర్యాలీ ముప్కాల్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మానవుల ఆహారం శాఖాహారమని ముక్తికి మార్గం శాఖాహారమని శక్తికి మార్గం శాఖాహారమని ఏ జీవిని చంపరాదని మానవుల ఆహారం శాఖాహారం మాత్రమే భుజించాలని జీవహింస మహా పాపమని నినాదాలు చేస్తూ శాకాహార ర్యాలీ ఘనంగా నిర్వహించారు.బ్రహ్మర్షి పిరమిడ్ ధ్యాన మందిరాన్ని111 సంవత్సరాల సంతు సదానందగిరి మహారాజ్ హిమాలయ యోగి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.హిమాలయ యోగి సంతు సదానందగిరి మహారాజు మాట్లాడుతూ మానవులందరూ శాఖాహారం భుజించి ధ్యానం చేసే జ్ఞానం పొందాలన్నారు.మానవ జీవితం గొప్ప జీవితం అని ఈ భూమండలంలో జన్మ తీసుకున్న ప్రతి ఒక్కరూ సనాతనమైనటువంటి ధర్మాన్ని పరిరక్షిస్తూ పిరమిడ్ ధ్యాన మందిరాలలో ధ్యానం చేయాలని తెలిపారు.మరో ఆత్మీయ విశిష్టతిగా హాజరైన మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సభ్యులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఎంతో అద్భుతంగా ధ్యానజ్ఞాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అన్నారు.మరో ఆత్మీయ అతిథి మిట్ట మనోహర్ ధ్యాన ఋషి నిజాంబాద్ జిల్లాలో ఎంతో మంది పిరమిడ్లు నిర్మించి ధ్యానం చేస్తూ ఆనందంగా జీవిస్తున్నారు.ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి ధ్యాన మందిర



నిర్మాణ కర్త జనాభాయి వారి కుటుంబ సభ్యులు, నీ పి ఎస్ ఎస్ ఏం నిజామాబాద్ జిల్లా బాధ్యులు బొడ్డు దయానంద్, మామిడి లక్ష్మారెడ్డి,అమరవాజి శ్రీనివాస్, మైలారం రాజు, నూతపల్లి సంతోష్,,ఆర్మూర్ రాజు, 600 మంది ధ్యాన బంధువులు పాల్గొన్నారు.

వచ్చిన వారందరికీ నిర్వాహకులు అన్నప్రసాదాలు అందించారు.

## రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి. కృష్ణరావు

రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న మన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతుల కొరకు సకల సౌకర్యాలతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీ నియర్ నాయకులు జువ్వాడి. కృష్ణారావు పేర్కొన్నారు శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం లోని సాతారం, చిట్టాపూర్, గుండంపల్లి, ముత్యంపేట్, రాఘవపేట్, నడిగూడ, మొగిలిపేట్, ఓబులాపూర్, దాంరాజుపల్లి, పాత ధాంరాజుపల్లి, మల్లాపూర్, సంగేమ్ , కుస్తాపూర్, రత్నాపూర్, సిర్పూర్ గ్రామాలలో సొసైటీ ఢ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల



పుష్పలత నరసయ్య తాసిల్దార్ ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి రైతులు ఇబ్బందులు పడకుండా వెంట వెంటనే వడ్లు కొనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని పేర్కొంటూ, రైతులు వరి కోత పూర్తి చేసి వడ్లను వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి వరి ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు అధికారులు వివోలు వార్డు మెంబర్లు ఆయా గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శ్రీ భాషిత పాఠశాలలో పిల్లల ఎదుగుదల పై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు (ఆర్ట్ ఆఫ్ ప్రింటింగ్) మరియు అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డ్స

ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో శుక్రవారం రోజు "ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్ "" మరియు అకాడమిక్ ఎక్స్ లెన్స్ ఏం ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేటర్ తిరునగరి శ్రీహరి,( సైకాలజిస్ట్,పేరెంట్ కోచ్ ) మదం మహిపాల్ ( ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ ) హాజరయ్యారు. ఈ కార్యక్రమం మొదటి భాగంలో తల్లిదండ్రుల పాత్ర, పిల్లల మానసిక వికాసం, విలువల పెంపకం, ఆధునిక విద్యా విధానాల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి ముఖ్య అంశాలపై వివరంగా మాట్లాడారు. అంతేకాకుండా తల్లిదండ్రులు పిల్లలతో సానుకూలంగా మెలగడం, వారి భావాన్ని అర్థం చేసుకోవడం మరియు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణను పెంపొందించడంలో వారి బాధ్యత ఎంతో అవసరమని, తల్లిదండ్రులకు పిల్లల విజయాల్లో వారి పాత్ర ఎంత ముఖ్యమో సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమం రెండవ భాగంలో ఈ డి ఓ ఎస్ ,సి ఈ ఓ లక్ష్మీకాంత్



మాట్లాడుతూ "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" ని శ్రీ భాషిత పాఠశాల ఎలా వినియోగించుకుంటుంది. అన్న విషయాన్ని వివరించారు. అంతేకాకుండా ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుంది, పోటీ పరీక్షలకు టైం మేనేజ్మెంట్ ఎలా ఉండాలి, వెనుకబడిన విద్యార్థుల కోసం శ్రీ భాషిత పాఠశాల ఎ పి క్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను ముందంజలో తీసుకురావడానికి చాలా ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి నూతన టెక్నాలజీని ఉపయోగిస్తున్న శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు నిర్వహించాము. ప్రతి తల్లిదండ్రి తన పిల్లల భవిష్యత్తుపై ఉన్న ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడం మా బాధ్యతగా భావిస్తున్నాము విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని, వారి అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా అవసరమని తెలిపారు. అనంతరం విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ××/బీజుజు మెడల్స్ మరియు ఒలంపియాడ్ మెడల్స్ అందజేశారు. విద్యార్థుల కృషి, పట్టుదల మరియు సాధించిన విజయాలు అభినందిస్తూ వారికి సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అతిథులు, కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృత దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**



అమ్రాబాద్ మండలం మాధవని పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాధని మోహన్ గారి తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధనీ బాలకృష్ణయ్య గారు నిన్న సాయంత్రం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకుని డిసిసి అధ్యక్షులు ఉ అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆదేశాల మేరకు ఇరోజు వారి స్వగృహానికి వచ్చి మృతదేహానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన డిసిసి ఉపాధ్యక్షులు హరి నారాయణ గౌడ్ గారు, సీనియర్ నాయకులు కంచి రామయ్య గారు, తిరుమలయ్య గారు, మనోహర్ గారు, అంబ నారాయణ గారు, కృష్ణయ్య గౌడ్ గారు, రేనయ్య గారు, వీణ ఖైరత్ గారు, సైదులు గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సి ఎం,రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

వాసవి మాత జయంతి సందర్భంగా రేవంత్ రెడ్డిప్రభుత్వం వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగ జాబితాలో చేర్చినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట లో మున్సిపాలిటీలో పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగినది ఈకార్యక్రమం . వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ మహాత్మ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శీమకుర్తి వెంకటేశ్వరరావు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రెసిడెంట్ కంచర్ల రామారావు మెడికల్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొనిజర్ల ఉమామహేశ్వరరావు దేవస్థాన మాజీ ప్రెసిడెంట్ ముత్తాసమాకర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శీమకుర్తి శ్రీనివాసరావు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సమయ మంతుల మోహన్ గంగాధర్ రావు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కంచర్ల భాస్కర రావు మాజీ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ జల్లీపల్లి లోకనాథ్ గుప్త వాసవి క్లబ్ మాజీ ప్రెసిడెంట్



కలకోటి సత్యనారాయణ దోపగుంట్ల శ్రీనివాసరావు వేముల వెంకట్రావు

# కరెంట్ కష్టాలు తీర్చాల్సినోడే కాసుల వేటలో..

**అక్రమ ఇసుక రవాణాలో ఆ విద్యుత్ ఉద్యోగి ఎవరు...**
**"బూర్గంపహడ్ మండలం నుండి పాల్వంచ మండలం మీదుగా జీరో దందా...**



విద్యుత్ శాఖ ఉద్యోగి తన బాధ్యత అయిన కరెంట్ సప్లై పనులు గాలికి వదిలేసి, అక్రమ దందాల వెంట పరిగెడుతున్నాడు అంటూ విమర్శల వర్షం కురుస్తోంది, ప్రజలకు సేవ చేయకుండా సొంత లాభం చూసుకుంటు "విధులను గాలికొదిలి.. అక్రమ సంపాదన వెంట పరుగులు తీస్తున్న ఈ ప్రభుత్వ ఉద్యోగి ఎవరు....బూర్గంపహడ్ మండల నివాసి అయి,మరో మండలంలో విద్యుత్ శాఖలో పని చేస్తూ "ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఇసుక మాఫియాగా మారిన మార్క్ హీరో ఎవరు.. అధికారాన్ని అడ్డుపెట్టుకొని తన అక్రమ ఇసుక లారీలను కాపాడుకుంటూ...బూర్గంపాడు మండలం నుండి పాల్వంచ మండలం మీదుగా జీరో దందా.. జోరుగా నడుపుతున్న "పవర్"ఏంటి......

# రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన .

**- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు.**
**- పేదలు సొంతింటిలో ఆత్మగౌరవం తో బతకాలి.**
**- అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ.**

అందోల్ నియోజకవర్గం లోని ఈ పర్యటన లో రేగోడు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు



అందోల్ మహేష్ కుటుంబ సభ్యులతో కలసి గృహ ప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదలు సొంతింటిలో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ వారికి సొంత ఇంటి కల ను నెరవేరుస్తున్నామన్నారు. ఇల్లు లేని పేదలందరికీ దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లుగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మున్నూరు కిషన్, డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబర్ రావు, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంగమేశ్వర్, సర్పంచ్ పర్విన్ చోటు మియా, పిర్యా నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# : సంగారెడ్డి పట్టణంలోని కిందిబజార్ – అంగన్వాడి కేంద్రంలో, ప్రీస్కూల్ పిల్లలకు యాన్యువల్ డే ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది



ఈ యొక్క ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగా, వార్డు కౌన్సిలర్ కొండాపురం జగన్ పాల్గొని మాట్లాడుతూ చిన్నారుల విషయంలో టీచర్ల బాధ్యతతో పాటు తల్లిదండ్రులు బాధ్యత ఉంటుందని పిల్లలను చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో పెంచాలని సమయానికి పౌష్టిక ఆహారం అందించాలని తద్వారా పిల్లలు దృఢంగా ఆరోగ్యంగా ఎదుగుతారని జగన్ అన్నారు, పిల్లలు చేసే కార్యక్రమాలను చూసి వారి యొక్క తల్లిదండ్రులతో కలిపి వారికి ప్రోగ్రెస్ కార్డులు అందించారు అంగన్వాడి సిబ్బంది, రజిత, అరుణ, ఊర్మిళ, వినోద పిల్లల యొక్క తల్లులు వార్డ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ' సదాశివపేటలో ఘోరం భార్యను హతమార్చి.. భర్త ఆత్మహత్య!. ఉల్లిగడ్డల శివకుమార్

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఓ వ్యక్తి తన భార్యను దారుణంగా హత్య చేసి, ఆపై తానూ ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సదాశివపేట పట్టణంలోని 7వ వార్డులో ఈ దారుణ ఘటన వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భార్యపై అనుమానంతో భర్త ఆమెతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన అతను, ఇంట్లోని రోకలి బండతో భార్య రాణి (40) తలపై బలంగా బాదాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. భార్య మరణించిందని నిర్ధారించుకున్న భర్త రాజు (43), తర్వాతి కొద్దిసేపటికే తీవ్ర మనోవేదనతో ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తోంది. ప్రాథమికంగా అనుమానమే ఈ హత్యకు కారణమని భావిస్తున్నప్పటికీ, దీని వెనుక మరేవైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఒక్క నిమిషం ఆవేశం రెండు నిండు ప్రాణాలను బలిగొనడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న సదాశివపేట పోలీసులు విచారణ జరుపుతున్నారు



# నర్సంపేటలో మే 5న జరిగే హిందూ ధర్మ సమ్మేళనం గోడపత్రికల ఆవిష్కరణ

**- కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళన సమితి సభాధ్యక్షులు సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, గౌరవ అధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి పోలబోయిన మురళీధర్ ల ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం గోడపత్రికలను ఆవిష్కరించిన కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హిందూ ధర్మ సమ్మేళన సమితి నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ... భారతదేశం అంటేనే హిందుత్వానికి ప్రతిరూపమని కులాలుగా మతాలుగా వేరైనా భారతదేశపు గడ్డమీద పుట్టిన మనమంతా హిందువులమేనని హిందువుగా గర్వించు హిందువుగా జీవించు గడపలోనే కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో ప్రతి ఒక్క హిందు సాంప్రదాయాన్ని రాబోయే తరాలకు అర్థమయ్యేలా ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ముందుకు రావాలని అన్నారు. వచ్చే నెల అనగా మే 5న నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గం నుండి కులమతాలకు అతీతంగా హిందువులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు దార్ల రమాదేవి, కమిటీ సభ్యులు గుడిపూడి అరుణ, అయినవోలు



కృష్ణమూర్తి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ మోహన్ రావు, వేములపల్లి సుబ్బారావు, మేడవరపు కమలాకర్ రావు, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్, కొల్లూరి లక్ష్మీనారాయణ, వాసు నాయక్, కురిమిల్ల సుదర్శన్, చిలువేరు కొమ్మాలు, మల్యాల ప్రవీణ్, మహదేవుని జగదీష్, మల్యాల వినయ్, సింగిరికొండ రవీందర్, వేల్పుల కన్నయ్య, దొడ్డ వేణు, దేశి రాము, సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రిలో 108-102 అంబులెన్సులపై ఆకస్మిక తనిఖీలు

**- రికార్డులు, పరికరాల స్థితిని పరిశీలించిన ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీర్...**



జిల్లా వైద్య సేవల నాణ్యతను మెరుగుపర్చే దిశగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 108, 102 అంబులెన్సులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీర్ స్వయంగా అంబులెన్సులను పరిశీలిస్తూ వాహనాల స్థితి, అందుబాటులో ఉన్న మెడికల్ పరికరాలు, ఔషధ నిల్వలు, రిజిస్టర్లు, అటెండెన్స్ రికార్డులు, స్పందన సమయాలు వంటి కీలక అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.వేసవికాలంలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో హీట్ స్ట్రోక్, రోడ్డు ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు అధికమయ్యే అవకాశముందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అంబులెన్స్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి బాధితులకు తక్షణ సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాద స్థలాలకు వేగంగా చేరుకోవడం, అవసరమైన పరికరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసేలా చూసుకోవడం అత్యంత కీలకమని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వెంటనే ప్రాథమిక చికిత్స అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి కేసును ప్రాధాన్యంగా తీసుకుని సమయాన్ని వృథా చేయకుండా సేవలు అందించాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీలో జిల్లా మేనేజర్ బత్తిని మహేష్, ఈఎంటీ సంతోష్, పైలట్ వీరన్నతో పాటు ఇతర అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లాలో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి తనిఖీలు తరచూ నిర్వహించబడతాయని అధికారులు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సాహంతో పని చేయాలి: నీలం మధు ముదిరాజ్..

**సంగారెడ్డి డిపోలో గత నాలుగు రోజులుగా చేపడుతున్న సమ్మె ఈరోజుతో ముగిసింది.**
**రాష్ట్ర చేసిన నాయకుడు బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ అర్ధరాత్రి వరకు చర్చలు జరిగాయని ఈ చర్చల్లో భాగంగా మేము చెప్పిన డిమాండ్లు ప్రభుత్వం ఒప్పుకున్నది అని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.**
**చనిపోయిన శంకర్ గౌడ్ కుటుంబానికి మా వంతు సహాయంగా చందాలు వేసుకుని వారి కుటుంబానికి అందజేస్తామని తెలిపిన రాష్ట్ర జేఏసీ నాయకుడు కృష్ణమూర్తి తెలిపారు.**



మా యొక్క సమస్యలను డిప్యూటీ సీఎం సీఎం రాష్ట్ర రోడ్డు రవాణా మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ఆ సమస్యలను ఒప్పుకున్నారు . కావున ఈరోజు నుండి యధావిధిగా బస్సులు నడుస్తాయని అందరూ ఉదయమే డ్యూటీ కి వెళ్లిపోయారని నమా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి డిప్యూటీ సీఎం గారికి పొన్నం ప్రభాకర్ గారికి నా సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అనంతరం డిపో ముందు బాణసంచాలు కాలుస్తూ స్వీట్లు పంచుకుని వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఏసిపి చలసాని శ్రీనివాసరావు వారి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టీఆర్ జిల్లా బిజెపి పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు దేవరకొండ రమాదేవి




ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నందిగామ డివిజనల్ ఏసిపి చలసాని శ్రీనివాసరావు వారి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా బిజెపి పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు దేవరకొండ రమాదేవి ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన కేసుల విషయం లో బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఏసిపి చలసాని శ్రీనివాసరావు వారిని కోరారు

## నేరేళ్లలో మృతుడు పాల రాజేశం కుటుంబాన్ని పరామర్శించిన : మాజీ జెడ్పిటిసి బాధినేని రాజేందర్



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామానికి చెందిన పాల రాజేశం ఇటీవల అకస్మాత్తుగా మరణించిన విషయం తెలిసినా ధర్మపురి మాజీ ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్ బుగ్గారం తాజా మాజీ జడ్పీటీసీ బాధినేని రాజేందర్ శనివారం మృతుడు పాల రాజేశం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, న్యాయవాది జాజాల రమేష్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేర్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ ఆవిర్భావం

**- తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**







తెలంగాణ రాష్ట్రంలో మరో కొత్త పార్టీ ఆవిర్భావించిందని, అంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. శనివారం మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్ లోని అద్వేయ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సభలో కొత్త పార్టీ పేరును, జెండాను ఆవిష్కరించింది. టిఆర్ఎస్ పార్టీ పేరు కాపీ కొట్టి అచ్చం అదే అర్థం వచ్చేలా తెలంగాణ రాష్ట్ర సేన అని నామకరణం చేశారు. తెలంగాణ ప్రజలను ఈ వెలమ దొరలు మరోసారి మోసం చేయాలని కుట్ర చేస్తున్నారు. బీసీలంతా రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఈమె అమలు గాని హామీలు ఇస్తూ తానే రాబోయే కాలంలో ముఖ్యమంత్రి ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉంది. తెలంగాణ ప్రజలు అంటే వీళ్ళకి పిచ్చి వాళ్ళుగా కనిపిస్తున్నట్టున్నారు. కరువు కాల్చి వాత పెడితే మరోసారి అవినీతి సొమ్ముతో విర్రవీగితే ఇలాంటి వాళ్లకు దిమ్మతిరిగే సమాధానం తెలంగాణ ప్రజలు ఇస్తారని తెలుసుకోవాలన్నారు. కొత్త పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేన అని ప్రకటించారు. ఈ జండా లో ఉన్న కలర్ పసుపు, ఆకుపచ్చ, నీలం రంగుతో కూడిన జెండాను ఆమె ఆవిష్కరించారు. అలాగే జండా మధ్యలో తెలంగాణ మ్యాప్ దానిపై టిఆర్ఎస్ అనే అక్షరాలతో పార్టీ జెండాను రూపొందించారు. తెలంగాణ రాష్ట్రంలో మరొక ప్రాంతీయ పార్టీ ముందు చూపుగా బడుగు బలహీన వర్గాల కోసం ముందుగా జూబ్లీహిల్స్ లోని ఆమె నివాసంలో కవిత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంజారా హిల్స్ లోని నివాసం నుంచి ర్యాలీగా బయలుదేరిన కవిత పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని ఆమె నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కాలంలో సరికొత్త విప్లవం రాబోతుందని, కచ్చితంగా తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతానని ఆమె భీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద బడుగు వర్గాల గొంతుకై పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన తోట భాస్కర్




ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వలిగొండ మండలం గురునాథ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట భాస్కర్ సమక్షంలో లబ్ధిదారునికి సీఎం సహాయ నిధి ద్వారా చెక్కు అందజేశారు. అనంతరం తోట భాస్కర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రకృతి వైపరీత్యాలు, తీవ్రమైన అనారోగ్యాలు, ప్రమాదాలకు గురైన పేద ప్రజలకు (దారిద్ర్య రేఖకు దిగువన) ఆర్థిక సాయం అందించే ప్రభుత్వ పథకం అని ప్రమాదాలకు గురై ఆసుపత్రి ఖర్చులు, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు వైద్య సాయం, ప్రమాద బాధితులకు తక్షణ పరిహారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నాకరకంటి గణేష్, దానం రామసొక్కం,తోట రమేష్,తోట నవీన్, తోట అంగడయ్య, తోట నరసింహ,తోట శ్రీను, జక్క రవి, ఎడుమేకల స్వామి, ఏటయ్య,ఏనుగుల శ్రీశైలం,తోట సుదర్శన్, బోజయ్య,పంతుల మహేష్,బద్దుల అనిల్, యూత్ కాంగ్రెస్ సాయి తదితరులు పాల్గొన్నారు.